గురువారం 12 సెప్టెంబర్ 2024

ఈ-పేపర్ తెలుగు డైలీ

# ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/




విలేకరులు కావలెను

RNI NO T/TG/2024/1093

Cell: 7013794396

అతితక్కువ కాలంలో 65వేలకు పైగా రీడర్ల మనసు దోచుకున్న ఇయ్యాల్టి న్యూస్ లోకల్ 2 గ్లోబల్ ... ఈ పేపర్ డైలీ పత్రికలో పని చేయుటకు తెలంగాణ వ్యాప్తంగా విలేకరులు కావలెను. కనీస విద్యార్హత కలిగి జర్నలిజంపె ఆసక్తి, తెలుగులో టైప్ చేయగలవారై ఉండాలి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలతో పాటు అన్ని మండలాల వారిగా విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత.. ఆసక్తి ఉన్న వారు వెంటనే సంప్రదించండి.

OFFICE ADDRESS
RRR MEDIA, PATELNGAR, AMBARPET, HYD-500013
email id.ramannews9@gmail.com





ప్రభుత్వానికి హైడ్రా లేటెస్ట్ రిపోర్ట్.. 23 చోట్ల మొత్తం ఎన్ని అక్రమ నిర్మాణాలు కూల్చారంటే..! 2లో



బ్యాడ్మింటన్ ఆడిన సీఎం రేవంత్ రెడ్డి.. వీడియో వైరల్.. 2లో



సూసైడ్ చేసుకుందామని వెళ్లిన యువతి...రైలు పట్టాలపై నిద్ర పోయింది... సీన్ కట్ చేస్తే...? 3లో



బీజేపీ ఉన్నంత కాలం రిజర్వేషన్లను టచ్ చేయలేరు.. రాహుల్ గాంధీపై అమిత్ షా ఫైర్ 3లో

# బుక్కులు పోయినయంట...
# లెక్కలు లేవంట!

- భక్తుల విరాళాలెంత.. అసలు ఖర్చెంత.. మిగిలిందెంత..?
- అంబర్ పేట మహంకాళీ అమ్మోరి నిధులపై అనుమానాలు..
- దేవస్థాన సేవాసమితి ప్రతినిధుల తీరుపై యాడచూసినా చర్చ..

అంబర్ పేట మహంకాళి ఆలయం



**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 11: తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలతో పాటు పక్కాగ్రామీణ వాతావరణం తలపించే బోనాల జాతరకు హైదరాబాద్ నగరంలోనే అంబర్ పేట మహంకాళీ అమ్మవారి ఆలయం మూడో స్థానంలో నిలిచింది. దాదాపు ఏడు దశాబ్దాలకు పైగా చరిత్ర గలిగిన మహంకాళీ అమ్మవారి ఆలయం నిర్వహణ అప్పట్లో ఏర్పడ్డ అంబర్ పేట దేవస్థాన సేవా సమితి సారధ్యంలో ఇప్పటి వరకు కొనసాగుతూ ఉంది.. అయితే దాదాపు రెండేండ్ల కింద ఏర్పడ్డ అంబర్ పేట దేవస్థాన సేవా సమితి కొత్త పాలక వర్గం ప్రతినిధుల తీరుపై ప్రస్తుతం అంబర్ పేట వ్యాప్తంగా జోరుగా చర్చ కొనసాగుతోంది..బుక్కులు పాయినయి...లెక్కలు లేవంటూ దేవస్థాన సేవా సమితి ప్రతినిధులు వింత వాదనలు చేస్తున్నారని, అమ్మోరి నిధులపై పలువురు అనుమానాలు లేవనెత్తుతున్నారు. ఎవరైనా లెక్కలడిగితే...మా... బహెన్.. అంటూ కొందరు ప్రతినిధులు బూతులు తిడుతున్నారని ఆరోపిస్తున్నారు. అసలు అమ్మోరి ఆలయానికి భక్తుల విరాళాలు ఎంత..? నిర్వహణ ఖర్చెంత....మిగిలిందెంత..? ఇప్పుడున్నదెంత..అని క్లియర్‌గా చెప్పాల్సిన బాధ్యత సమితి ప్రతినిధులపై ఉన్నదంటూ పలువురు సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.... పూర్తి వివరాలతో 'ఇయ్యాల్టి న్యూస్' స్పెషల్ స్టోరీ...**

### ఒక్కసారి అమ్మోరి ఆలయ చరిత్ర చూస్తే...

హైదరాబాద్ అంబర్ పేట మహంకాళి అమ్మవారి ఆలయానికి ఏడు దశాబ్దాలకు పైగా చరిత్ర ఉంది. 1948లో అంబర్ పేట ఒక పెద్ద గ్రామం. . ఆ రోజుల్లో ఈ ప్రాంత ప్రజలు కలరా, ప్లేగు వంటి విష రోగాలు సోకి చాలా మంది మృత్యువాత పడ్డారు. దీంతో మహంకాళీ అమ్మవారిని ప్రతిష్టించి బోనాల జాతర చేసి గ్రామాన్ని రక్షించుకోవాలని ఇందుకు అమ్మవారి ఆలయాన్ని ఏర్పాటు చేయాలని అప్పటి గ్రామ పెద్దలు నిర్ణయించారు. దీనికి సంబంధించి అంబర్ పేట దేవస్థాన సేవా సమితి 1950లో ఏర్పాటు చేసి గ్రామం నడిబొడ్డున మహంకాళి ఆలయ నిర్మాణం పనులు చేపట్టారు. సింహ వాహిని పై అమ్మవారి తల ఎడమవైపు ఉండడం ఇక్కడి అమ్మవారి ప్రత్యేకత కాగా..ఖడ్గధారిణి యై రక్త పాత్ర చేత బూని ధర్మ సంరక్షణ కోసం అవతరించానంటూ ప్రతిజ్ఞ చేస్తున్న రీతిలో అమ్మవారి విగ్రహాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దించారు. అప్పటి అంబర్ పేట దేవస్థాన సేవా సమితి పెద్దలు.. ఇక 1953 సెప్టెంబర్ 3వ తేదీన అత్యంత భక్తిశ్రద్ధలతో పాదరసంతో యంత్ర ప్రతిష్టాపన చేసి అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించారు. బోనాల జాతరను అత్యంత వైభవంగా నిర్వహించారు. నాటి నుంచి నేటి వరకు క్రమం తప్పకుండా ధూంధాంగా బోనాల జాతరతో పాటు ఇతర అమ్మవారి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.

### గత 70 ఏండ్లకు పైగా పైసా పైసా..లెక్కలు పక్కాగా...

1950 సంవత్సవరంలో అప్పటి ఊరు పెద్దలు ఏర్పాటు చేసిన అంబర్ పేట దేవస్థాన సేవాసమితికి నాటి నుంచి నేటి వరకు కొన్ని దఫాలుగా ఎన్నికల నిర్వహించారు. ఇందులో దేవస్థాన సేవా సమితి అధ్యక్షునిగా మొదట్లో నారాయణ రెడ్డి మొదలు కొని, మర్రి లింగమయ్య ముదిరాజ్, రాంపల్లి శ్రీరాములు, పేల్ కృష్ణ ముదిరాజ్, శాతం శంకర్య ముదిరాజ్, గోవింద్ గిరి ముదిరాజ్, కె.దుర్గా ప్రాసద్ రెడ్డి, గడ్డం లక్ష్మణ్ గౌడ్, జనగాం సత్తిబాబు గౌడ్‌తోపాటు పలువురు గ్రామ పెద్దలు ప్రాతినిధ్యం వహిస్తూ వచ్చారు. కాగా ..గత 2022 నవంబర్ నెలలో జరిగిన ఎన్నికల్లో గెలిచిన వై.శంకర్‌గౌడ్ ప్యానల్ కార్యవర్గం ప్రస్తుతం కొనసాగుతూ ఉంది.. అయితే గత ఏడు దశాద్దాలకు పైగా అమ్మవారి నిధుల విషయం పారదర్శకంగా కొనసాగుతోంది.. సర్వసభ్య సమావేశాలు ఏర్పాటు చేసిన సందర్భాల్లో పక్కాగా పైసా పైసా అమ్మవారి నిధులు వెల్లడించే వారని చెబుతున్నారు...



అంబర్ పేట మహంకాళీ అమ్మోరు

### దేవస్థాన సేవాసమితి ప్రతినిధుల తీరుపై సర్వత్రా చర్చ..

అయితే 2022 నవంబర్ నెలలో జరిగిన దేవస్థాన సేవా సమితి ఎన్నికల్లో వై.శంకర్ గౌడ్ ప్యానల్ విజయం సాధించింది. దీంతో అంతకు ముందు అధ్యక్షునిగా ఉన్న సత్తిబాబు గౌడ్ ప్యానల్ కార్యవర్గం దాదాపు అమ్మవారి అభరణాలు.వస్తువులతో పాటు రూ.45 లక్షలతో పైసా పైసా లెక్కలతో అప్పజెప్పింది. కాగా అప్పటి నుంచి ఇప్పటి వరకు దాదాపు రెండేండ్ల కాల వ్యవధిలో తూతూ మంత్రిగా సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేస్తున్న పాలక వర్గం అమ్మవారి నిధుల విషయంలో మీన వేశాలు వేస్తోందని చర్చ జరుగుతోంది. గత జూలై నెలలో నిర్వహించిన దేవస్థాన సేవా సమితి సర్వసభ్య సమావేశంలో భక్తుల విరాళాలు, నిర్వహణ ఖర్చుల వివరాలు వెల్లడించకుండా లమ్ సమ్ గా రూ.40 లక్షలు మాత్రమే ఉన్నాయంటూ ప్రకటించి చేతులు దులుపు కున్నారని ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. పూర్తి వివరాలు ఎవరైనా అడిగితే..బుక్కులు పోయినయి.. లెక్కలేవంటూ దబాయిస్తున్నారని దీంతో అమ్మవారి నిధుల విషయం లో అక్రమాలపై అనుమానాలు వ్యక్తం చేయడంతో పాటు ప్రస్తుత దేవస్థాన సేవా సమితి తీరుపై యాడ చూసినా చర్చ జరుగుతోంది.

## లెక్కలు అడిగితే..మా...బహెనేనంట...?

- తిలా పాపం తలా పిడికెడు లెక్క అంబర్ పేట మహంకాళీ నిధులు
- దాదాపు దాతల విరాళాలతోనే అమ్మోరి ఆలయ నిర్వహణ
- పాత పతారా తగ్గొద్దని ఒకరు...నోరు గాయ్ గాయ్ చేస్తూ మరొకరు..

( రేపు శుక్రవారం మీ 'ఇయ్యాల్టి న్యూస్' ఎడిషనల్ లో )

కూల్చివేతలపై స్టే తెచ్చుకున్నా

# కోర్టుల్లో కొట్లాడుతాం

## బడాబాబులకు సీఎం రేవంత్ వార్నింగ్



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 11: అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని, కూల్చివేత తప్పదని తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రాజెక్టుల వద్ద ఫాంహౌస్‌లు కట్టుకుంటూ డ్రైనేజీని గండిపేటలో కలుపుతున్నారని ఆరోపించారు. అలాంటి వాళ్లు అక్రమ నిర్మాణాల నుంచి తమకు తాముగా తప్పుకుంటే గౌరవంగా ఉంటుందని చెప్పారు. నిబంధనలను బేఖాతరు చేస్తూ కట్టిన నిర్మాణాలను కూల్చివేయడం తప్పదన్నారు. వాటిపై కోర్టుకు వెళ్లినా విడిచిపెట్టే సమస్యేలేదని, న్యాయస్థానాల్లోనూ పోరాడతామని స్పష్టం చేశారు. బుధవారం తెలంగాణ పోలీసు అకాడమీలో నిర్వహించిన పాసింగ్ అవుట్ పరేడ్ లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాలాలను ఆక్రమించుకోవడంతో వరదలు వచ్చి పేదల ఇళ్లు నీటమునుగుతున్నాయని అన్నారు. చెరువులు, నాలాలను ఆక్రమించి కట్టిన వాటిని తొలగించేందుకే హైడ్రాను ఏర్పాటు చేశామని వివరించారు. చెరువులను పూర్వస్థితిలోకి తీసుకెళ్లేందుకు కృతనిశ్చయంతో ఉన్నామని చెప్పారు. ఆక్రమణలు తొలగించి మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి చేస్తామన్నారు. మూసీ పరీవాహక ప్రాంతంలోని 11 వేల మంది నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు కట్టించి ఇస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

### ఇప్పటికే 30 వేల ఉద్యోగాలు ఇచ్చాం..

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) పై నిరుద్యోగులకు ప్రస్తుతం ఎలాంటి అనుమానాలు లేవని రేవంత్ రెడ్డి చెప్పారు. కమిషన్ పారదర్శకంగా పనిచేస్తోందని, వరుసగా నోటిఫికేషన్లు జారీ చేసి నియామకాలను వివాదరహితంగా పూర్తిచేస్తోందని వివరించారు. ఇప్పటికే 30 వేల ఉద్యోగాలు ఇచ్చామని, మరో 35 వేల ఉద్యోగాల నియామక ప్రక్రియ కొనసాగుతోందని రేవంత్ రెడ్డి తెలిపారు.

## తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగా సెప్టెంబర్ 17

### రేవంత్ రెడ్డి సర్కార్ కీలక నిర్ణయం

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 11: సెప్టెంబర్ 17పై రేవంత్ రెడ్డి సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. సెప్టెంబర్ 17ను తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రాల్లో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. 32 జిల్లాల్లో జెండా ఆవిష్కరించే ప్రజాప్రతినిధుల పేర్లను ప్రభుత్వం ఖరారు చేసింది. గత కొంతకాలంగా సెప్టెంబర్ 17 నిర్వహణపై వివాదం నెలకొన్న సంగతి తెలిసిందే. సెప్టెంబర్ 17ను విమోచన దినోత్సవంగా పేర్కొంటూ హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో కేంద్ర ప్రభుత్వం అధికారక కార్యక్రమాలు నిర్వహిస్తోంది.

## హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను సీఎం దెబ్బతీశారు: హరీశ్ రావు



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 11:కాంగ్రెస్ పాలనపై మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి విమర్శలు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం గ్రామాలు, పట్టణాలను గాలికి వదిలేసిందని.. హైడ్రా పేరిట రాష్ట్రంలో డ్రామాలు చేస్తున్నారని విమర్శించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీపై ఇచ్చిన 800 కోట్ల రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వం దారి మళ్లించిందని ఆరోపించారు. హైదరాబాద్ బ్రాండు ఇమేజ్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఖతం చేశాడని.. నగర వ్యాప్తంగా రియల్ ఎస్టేట్ పడిపోయిందని హరీష్ రావు అన్నారు. సీఎం రేవంత్ 9 నెలల పాలనలో 2 నెలల పెన్షన్ మింగేశారని, రైతులకు 100 శాతం రుణమాఫీ అయ్యేదాకా, పంట బీమా, భరోసా కల్పించకపోతే రానున్న కాలంలో బీఆర్ఎస్ ఆందోళనలు చేపడుతుందని హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.




కోర్టుకు వర్చువల్‌గా హాజరైన కవిత.. విచారణ వాయిదా 2లో

మార్చి లోపు యాదాద్రి పవర్ ప్లాంట్

## 4 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాలి :మంత్రుల బృందం



ఇయ్యాల్టి న్యూస్, నల్లగొండ, సెప్టెంబర్ 11: నల్లగొండ జిల్లా : దామచర్ల యాదాద్రి పవర్ ప్లాంట్ ప్రాజెక్ట్ పనులపై జిల్లా కలెక్టర్, అధికార యంత్రాంగంతో డిప్యూటీ సీఎం, మంత్రులు బుధవారం రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి రివ్యూ మీటింగ్ నల్గొండ జిల్లా కలెక్టర్, ఎస్పీతోపాటు పవర్ ప్లాంట్ ఇంజనీర్లు, అధికారులు పాల్గొన్నారు. 2025 మార్చి లోపు పవర్ ప్లాంట్ నుంచి 4వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే లక్ష్యాన్ని చేరుకోవాలని అధికారులకు ఆదేశించారు మంత్రులు. మహోన్నత ఆశయం కోసం భూమిని త్యాగం చేసి.. ప్రాజెక్టు కోసం భూమి కోల్పోయిన వారిని గౌరవించాలని.. భూ నిర్వాసితులకు పరిహారం సత్వరమే చెల్లించాలని డిప్యూటీ సీఎం భట్టి సూచించారు. ప్రాజెక్టు ప్రారంభమయ్యే లోగా అర్హులైన వారికి శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అన్నారు. కూలీలను పెంచి, పవర్ ప్లాంట్ నుంచి దామరచర్ల వరకు బొగ్గు రవాణా, ఇతర అవసరాలకు 4 లైన్ల ప్రత్యేక రహదారి నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని మంత్రులు చెప్పారు.

## హైకోర్టు ఆదేశాలు అమలు చేయండి..

అసెంబ్లీ సెక్రటరీని కలిసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు 2లో



హైదరాబాద్, రాజన్న సిరిసిల్ల, మహబూబ్ నగర్, జనరల్

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాలి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/



## వీహెచ్‌ను కలిసిన టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్..



ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 11:టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ రాజ్య సభ సభ్యుడు వి.హనుమంతరావును అంబర్ పేటలోని ఆయన నివాసంలో బుధవారం మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మహేష్ గౌడ్ కు వీహెచ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ రోహిన్ రెడ్డి, ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్, పార్టీ నాయకులు లక్ష్మణ్ యాదవ్, జ్ఞానేశ్వర్ గౌడ్, నారాయణస్వామి, లక్ పతి యాదగిరి గౌడ్ , గరిగంటి రమేష్, దిడ్డి రాంబాబు, పులి జగన్, తొలుపునూరి కృష్ణా గౌడ్, ప్రభాకర,షేక్ జమీర్, రావుల సుధాకర్ తదితరులు ఉన్నారు.

## హైకోర్టు ఆదేశాలు అమలు చేయండి..

### అసెంబ్లీ సెక్రటరీని కలిసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు





ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 11: పార్టీ ఫిరాయింపులు, అనర్హత పిటిషన్‌పై హైకోర్టు తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే. అనర్హత పిటిషన్లు స్పీకర్ ముందు ఉంచాలని అసెంబ్లీ సెక్రటరీకి హైకోర్టు ఆదేశించింది. నాలుగు వారాల్లో స్టేటస్ రిపోర్ట్ ఇవ్వాలని హైకోర్టు కోరింది. నాలుగు వారాల్లో షెడ్యూల్ విడుదల చేయకపోతే పార్టీ ఫిరాయింపుల కేసును సుమోటోగా విచారణ జరుపుతామని హైకోర్టు తెలిపింది. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ పార్టీ యాక్షన్ మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యేల ఫిరాయింపులపై హైకోర్టు ఇచ్చిన ఆదేశాల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని కోరేందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు బుధవారం అసెంబ్లీ స్పీకర్ కార్యాలయానికి వెళ్లారు. ఈ మేరకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కెపి. వివేకానంద అసెంబ్లీ సెక్రటరీకి వినతి పత్రాన్ని అందజేశారు.

# ప్రభుత్వానికి హైడ్రా లేటెస్ట్ రిపోర్ట్..

## 23 చోట్ల మొత్తం ఎన్ని అక్రమ నిర్మాణాలు కూల్చారంటే..!?



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 11: హైదరాబాద్ పరిధిలో చెరువులు, ఇతర జలాశయాల పరిధిలోని భూముల రక్షణకు తెలంగాణ ప్రభుత్వం హైడ్రా అనే వ్యవస్థను ఏర్పాటు చేయడం తెలిసిందే. ఎవరైనా చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో నిర్మాణాలు చేపట్టినట్లయితే ఇప్పుడే స్వచ్ఛందంగా కూల్చివేతలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించడం తెలిసిందే. సీఎం ప్రకటన చేసిన కొన్ని గంటల్లోనే నగరంలో అక్రమ కట్టడాల కూల్చివేతలపై హైడ్రా కీలక ప్రకటన చేసింది. జీహెచ్ఎంసీ పరిధిలో ఇప్పటివరకూ మొత్తం 23 ప్రాంతాల్లో 262 అక్రమ నిర్మాణాలను హైడ్రా రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. ఈ కూల్చివేతల ద్వారా 111.72 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నట్లు స్పష్టం చేసింది.

జీహెచ్ఎంసీ పరిధిలో చెరువులు, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో అక్రమ నిర్మాణాలను గత రెండు నెలల నుంచి కూల్చివేస్తోంది. సామాన్యులు, సెలబ్రిటీలు, రాజకీయ నాయకులు అనే వ్యత్యాసం లేకుండా నిబంధనలు అతిక్రమించి చేపట్టిన కట్టడాలను ఒక్కొక్కటిగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ నేతృత్వంలో సిబ్బంది కూల్చివేస్తున్నారు. గగన్ పహాడ్ అప్పా చెరువులో 14, అమీన్‌పూర్ పెద్ద చెరువు పరిధిలో 24, మాదాపూర్ సున్నం చెరువులో 42, దుండిగల్ కత్వా చెరువు పరిధిలో 13, రామ్‌నగర్ మణెమ్మ కాలనీలో 3 అక్రమ నిర్మాణాలను కూల్చివేసినట్లు హైడ్రా బుధవారం నాడు వెల్లడించింది. మాదాపూర్ సున్నం చెరువు పరిధిలో 10 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకోగా, అత్యధికంగా అమీన్‌పూర్‌లో 51 ఎకరాలు స్వాధీనం చేసుకుని ప్రభుత్వానికి అప్పగించినట్లు నివేదికలో హైడ్రా పేర్కొంది.

## ఢిల్లీ లిక్కర్ కేసు..

## కోర్టుకు వర్చువల్‌గా హాజరైన కవిత.. విచారణ వాయిదా



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 11: ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో సీబీఐ తుది ఛార్జ్‌షీట్‌పై విచారణ మరోసారి వాయిదా పడింది. రౌస్ అవెన్యూ కోర్టులో లిక్కర్ కేసులో సీబీఐ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌పై బుధవారం స్పెషల్ కోర్టు జడ్జి కావేరి బవేజా విచారణ జరిపారు. ఈ నేపథ్యంలోనే కేసులో నిందితులుగా భావిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత, ఆప్ నేత మనీష్ సిసోడియా, ఇతర సీబీఐ కేసు నిందితులు కోర్టుకు వర్చువల్‌గా హాజరయ్యారు. ప్రతి వాదులు అందించిన ఛార్జ్‌షీట్‌లో క్లారిటీగా లేని పేపర్లను, నేడు అందిస్తున్నామని సీబీఐ కోర్టుకు వెల్లడించింది. ఛార్జ్‌షీట్ కాపీలను అనువాదించి ఇవ్వాలని ఎమ్మెల్సీ కవిత తరఫు న్యాయవాది తెలిపారు. ఛార్జ్‌షీట్ కాపీలో తెలుగు, ఇంగ్లీష్ పేపర్లు సరిగా లేవని వెల్లడించారు. ఈ క్రమంలోనే ప్రతివాదులు అడిగిన కాపీలను ఇవ్వాలని సీబీఐని మరోసారి కోర్టు ఆదేశించింది. దీంతో సీబీఐ తుది ఛార్జ్‌షీట్‌పై విచారణను ఈనెల 25కు వాయిదా వేసింది.




**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 11: 22: అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ బుధవారం జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ రవికిరణ్ ను కలిశారు. నియోజకవర్గంలోని ఐదు డివిజన్లలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులకు సంబంధించి రూ.11 కోట్ల మేర నిధులు మంజూరు చేయాలని కోరారు.**



**అంబర్ పేట నియోజకవర్గం నల్లకుంట డివిజన్ లోని నరేంద్రనగర్ పార్క్ ను స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ బుధవారం సందర్శించారు.. చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న పార్కు సుందరీకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.**

– ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 11



**టీపీసీసీ కొత్త చీఫ్ గా నియమితులైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను టీపీసీసీ టాపర్ సెల్ వైస్ చైర్మన్ శంభుల శ్రీకాంత్ గౌడ్ బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. టీపీసీసీ టాపర్ సెల్ పల్లె రామచందర్ గౌడ్, భాస్కర్ గౌడ్, సతీష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ ,వెంకటేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.**

– ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 11



**వినాయక నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా అంబర్ పేట డివిజన్ ప్రేమ్ నగర్ లో ఏర్పాటు చేసిన గణేశ్ మండపంలో పూజలు చేస్తోన్న హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి యశ్వంత్, పాక నర్సింగ్, సందీప్ తదితరులు**


– ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 11

## వరంగల్‌లో ఘనంగా జేష్టాష్టమి వేడుకలు



ఇయ్యాల్టి న్యూస్, కాజీపేట, సెప్టెంబర్ 11: హన్మకొండ జిల్లా కాజీపేట మండల కేంద్రం లోని స్వయంభు శ్రీ శ్వేతార్కమూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో జేష్టాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం స్థానికంగా ప్రతి ఇంటి నుంచి అయినవోలు ఆలయ సిద్ధాంతి రాధాకృష్ణ శర్మ పసుపును సేకరించి ఐదున్నర ఫీట్ల పసుపు గౌరమ్మ ను తయారు చేశారు. అనంతరం పలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కాగా.. నేడు గురువారం సహస్ర గాజుల పూజ, శుక్రవారం కుంకుమ పూజలతో వేడుకలు పూర్తి చేస్తామని ఆలయ అర్చకులు తెలిపారు. పూజా అనంతరం భక్తులకు అన్నపూర్ణ భవన్ లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## సీఎం రేవంత్‌ను కలిసిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్



### రూ.కోటి చెక్ అందజేత

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 11: సీఎం రేవంత్ రెడ్డితో ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. ఈ భేటీ జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో బుధవారం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ నివాసానికి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ క్రమంలో సీఎం సహాయనిధికి రూ.కోటి చెక్కును ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అందించారు.

### సోలార్ ప్లాంట్‌లో దొంగతనానికి వెళ్లి...

## కరెంట్ షాక్‌తో తండ్రి, కొడుకు మృతి



ఇయ్యాల్టి న్యూస్, మిడ్జిల్, సెప్టెంబర్ 11 సోలార్ ప్లాంట్ లో కేబుల్ దొంగతనానికి వెళ్లి ఇద్దరు వ్యక్తులు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన మిడ్జిల్ మండలంలోని బోయిని పల్లి గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. ఎస్సై శివ నాగేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం..మండల పరిధిలోని బోయిన్‌పల్లి గ్రామ శివారులో ప్రగతి సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. అయితే ప్లాంట్‌లో తరచుగా కేబుల్ దొంగతనాలు జరగుతున్నాయి. దీంతో సోలార్ ప్లాంట్ యాజమాన్యం రెండంచెలతో విద్యుత్ ఇనుప కంచెలను ఏర్పాటు చేసింది. ఈ విషయం తెలియని దొంగలు ప్లాంట్‌లో దొంగతానానికి వెళ్లారు. కట్టర్ సాయంతో మొదటి కంచె కట్ చేసుకుని లోపలికి వెళ్లారు. అనంతరం రెండో కంచె కట్ చేసే క్రమంలో విద్యుత్ సరఫరా కావటంతో ఇద్దరు స్పాట్‌లోనే కుప్పకూలిపోయారు. కరెంట్ షాక్‌తో కన్నుమూశారు. ఉదయం మృతదేహాలను గమనించిన ప్లాంట్ సెక్యూరిటీ సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను పరిశీలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతులు బాలస్వామి (42) అతని కుమారుడు జయరాజ్ (17)గా గుర్తించారు. వీరు ఇటిక్యాల మండలం గద్వాల జిల్లా వాసులుగా గుర్తించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

## బ్యాడ్మింటన్ ఆడిన సీఎం రేవంత్ రెడ్డి



### వీడియో వైరల్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 11: రాజా బహదూర్ వెంకట్రామారెడ్డి తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన క్రీడా భవనాన్ని బుధవారం సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. బ్యాట్మింటన్, టేబుల్ టెన్నిస్ వంటి క్రీడా వసతులతో పాటు అధునాతన జిమ్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీసు ఉన్నతాధికారులతో కలిసి సీఎం రేవంత్ కాసేపు బ్యాడ్మింటన్ ఆడారు. దీనికి సంబంధించిన వీడియో తాజాగా సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.**

నేషనల్, ఇంటర్నేషనల్ , క్రైం, వైరల్ న్యూస్

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

గురువారం 12 సెప్టెంబర్ 2024



# భారీ నష్టాల్లో ముగిసిన భారత స్టాక్ మార్కెట్



ఇయ్యాల్టి న్యూస్,బిజినెస్ , సెప్టెంబర్ 11:దేశీయ స్టాక్ మార్కెట్ బుధవారం నష్టాల్లో ముగిసింది. ప్రపంచ మార్కెట్లు బలహీనంగా ముగియడంతో భారత ఈక్విటీ మార్కెట్లు భారీ నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 398 పాయింట్లు క్షీణించి 81,523, నిఫ్టీ 122 పాయింట్లు నష్టపోయి 24,918 వద్ద స్థిరపడింది. బ్యాంకింగ్ స్టాక్స్‌లో అమ్మకాలు వెల్లువెత్తాయి. నిఫ్టీ బ్యాంకు 262 పాయింట్లు క్షీణించి 51,010 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 స్టాక్స్‌లో టాటా మోటార్స్, ఎస్బీఐ, విప్రో, ఎన్టీపీసీ, ఎల్ అండ్ టీ, మహీంద్రా అండ్ మహీంద్రా, జేఎస్‌డబ్ల్యు స్టీల్, ఇండస్‌ఇండ్ బ్యాంకు, టాటా స్టీల్స్, రిలయన్స్ వంటి హెవీ వెయిట్స్ టాప్ లూజర్లుగా నిలిచాయి. ఏషియన్ పేయింట్స్, బజాజ్ ఫైనాన్స్, సన్ ఫార్మా, హెచ్‌యూఎల్, బజాజ్ ఫిన్ సర్వ్, ఐటీసీ, భారతీ ఎయిర్‌టెల్, కొటక్ మహీంద్రా బ్యాంకు టాప్ గెయినర్లుగా నిలిచాయి. రంగాలవారీగా చూస్తే ఆటో, ఐటీ, పీఎస్‌యూ బ్యాంక్, ఫిన్ సర్వీస్, మెటల్, రియాల్టీ, ఎనర్జీ లాభపడగా, ఎఫ్ఎంసీజీ, వినియోగ రంగాలు నష్టపోయాయి.

# వాడి వేడిగా అధ్యక్ష అభ్యర్థుల తొలి డిబేట్..


## నువ్వానేనా అన్నట్టుగా ట్రంప్, కమల పరస్పర విమర్శలు



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 11:అమెరికా అధ్యక్ష ఎన్నికలపై డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థి కమలా హ్యారిస్, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ మధ్య తొలిసారి హొరాహోరి చర్చ జరిగింది. పెన్సిల్వేనియాలోని నేషనల్ కాన్‌స్టిట్యూషన్ సెంటర్ వేదికగా ఈ తొలి డిబేట్ వాడీ వేడిగా కొనసాగింది. ఇరువురు అధ్యక్ష అభ్యర్థులు పరస్పర విమర్శలతో చర్చను రక్తికట్టించారు. ఈ క్రమంలో డెమొక్రాటిక్ అధ్యక్ష అభ్యర్థి కమలా హ్యారిస్ తనపై పోటీ చేస్తున్న రిపబ్లికన్ ప్రత్యర్థి డొనాల్డ్ ట్రంప్‌కు ప్రస్తుతం పోటీలో వున్నది అధ్యక్షుడు జో బైడెన్ కాదని గుర్తు చేయడం హైలైట్‌గా నిలిచింది."మీరు జో బైడెన్‌పై పోటీ చేయడం లేదు. నాపై పోటీ చేస్తున్నారు. ఈమేరకు మాజీ అధ్యక్షుడికి గుర్తు చేయడం చాలా ముఖ్యం" అని ఏబీసీ చర్చలో కమల అన్నారు. జులైలో జరిగిన చర్చలో ట్రంప్ ముందు బైడెన్ తేలిపోయిన విషయం తెలిసిందే. కానీ కమలా మాత్రం ఆయనకు దీటుగా బదులిచ్చారు. ఇక తొలి డిబేట్‌లో అంతగా ప్రభావం చూపని అధ్యక్షుడు జో బైడెన్ అధ్యక్ష రేసు నుంచి మధ్యలోనే తప్పుకున్నారు. ఆ రోజు బైడెన్‌పై ట్రంప్ పైచేయి సాధించారు. అదే స్ట్రాటజీతో ఇవాల్టి చర్చలోనూ హ్యారిస్‌పై ట్రంప్ ఎదురుదాడి చేసినప్పటికీ, ఆమె ఏమాత్రం తగ్గలేదు. ట్రంప్, హ్యారిస్ కరచాలనంతో చర్చ ప్రారంభమైంది. ఆ వెంటనే వారిద్దరూ ఒకరిపై ఒకరు విమర్శలతో విరుచుకుపడ్డారు. అమెరికా చరిత్రలో బైడెన్‌ను అత్యంత చెత్త అధ్యక్షుడిగా, కమలాను అత్యంత చెత్త ఉపాధ్యక్షురాలిగా ట్రంప్ అభివర్ణించారు. దాంతో ట్రంప్‌పై కమలా హ్యారిస్ ఎదురుదాడికి దిగారు. "స్పష్టంగా చెబుతున్నా నేను జో బైడెన్ కాదు, అలాగే కచ్చితంగా డొనాల్డ్ ట్రంప్ కాదు. నేను మన దేశానికి అందించేది కొత్త తరం నాయకత్వాన్ని. సాధ్యమయ్యే వాటిని విశ్వసించే వ్యక్తిని. మనం ప్రజలకు ఏమి చేయగలం అనే దానిపై ఆశావాద భావాన్ని కలిగించే వ్యక్తి ఎప్పుడూ అమెరికన్ ప్రజలను కించపరచడం జరగదు" అని ఆమె అన్నారు.అనంతరం రష్యా-ఉక్రెయిన్ యుద్ధం విషయంలో జో బైడెన్ అనుసరించిన విధానాన్ని మాజీ అధ్యక్షుడు ట్రంప్ తీవ్రంగా విమర్శించారు. తాను ఈ ఎన్నికల్లో గెలిస్తే ఆ యుద్ధం ముగుస్తుందని నొక్కి చెప్పారు. దీనిపై కమలా హ్యారిస్ స్పందిస్తూ, "ట్రంప్ ఉక్రెయిన్‌ను రష్యాకు వదిలేస్తారు. వ్లాదిమిర్ పుతిన్ లంచ్‌లో ట్రంప్‌ను మింగేస్తారు" అని చెప్పారు.ఇదిలాఉంటే.. 2024 ఎన్నికలు కూడా 2020 మాదిరిగానే ట్రంప్, బైడెన్ మధ్య రీమ్యాచ్ అని అనుకున్నారు. కానీ అధ్యక్షుడు జో బైడెన్ చివరి నిమిషంలో ఎన్నిక బిడ్ నుంచి వైదొలిగారు. దాంతో అనూహ్యంగా అధ్యక్ష అభ్యర్థిగా కమల ఖరారు అయ్యారు. ఇక కమల అభ్యర్థిత్వం ఖరారు అయిన తర్వాత ట్రంప్ గ్రాఫ్ పడిపోవడం గమనార్హం. ట్రంప్ మొదట్లో ముందంజలో ఉన్నారు, కానీ హ్యారిస్ ఎంట్రీ గేమ్‌ను మార్చేసిందని సర్వేలు చెబుతున్నాయి. నవంబర్‌లో జరిగే ఎన్నికల్లో ఒకవేళ కమలా హ్యారిస్ గెలిస్తే అమెరికా తొలి మహిళా అధ్యక్షురాలిగా ఆమె చరిత్రకెక్కుతారు.

# ఆరుగురు అమ్మాయిలు.. 12మంది అబ్బాయిలు..

## ఓ గెస్ట్‌హౌస్.. సీన్ కట్ చేస్తే..?



ఇయ్యాల్టి న్యూస్, క్రైం, సెప్టెంబర్ 11: అదో అపార్ట్‌మెంట్ లోని గెస్ట్‌హౌస్.. కార్లు వస్తున్నాయ్.. పోతున్నాయ్.. వాటిల్లో నుంచి 8 మంది అమ్మాయిలు.. 12 మంది అబ్బాయిలు దిగారు.. వారంతా లోపలికి వెళ్లారు.. ఆ తర్వాత అసలు కథ మొదలైంది.. మందు, గంజాయ్.. ధూమ్ మచాలే అంటూ.. ఎంజాయ్ చేస్తున్నారు.. కట్ చేస్తే.. పోలీసుల ఎంట్రీతో షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి.. అది మామూలు పార్టీ కాదు.. రేవ్ పార్టీ అని అర్థమైంది. హైదరాబాద్ లోని గచ్చిబౌలిలోని ఓ అపార్ట్‌మెంట్ గెస్ట్ హౌస్ లో ఎస్వోటీ పోలీసులు రేవ్ పార్టీని భగ్నం చేశారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు కొంతమంది కలిసి రేవ్ పార్టీని నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. రేవ్ పార్టీని భగ్నం చేసి 18 మంది యువతీ యువకులను అదుపులోకి తీసుకున్నారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధి టీఎన్జీఎస్ కాలనీలోని ఓ అపార్ట్‌మెంట్‌లో.. బర్త్‌డే సందర్భంగా ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి రేవ్ పార్టీ నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. ఈ పార్టీలో గంజాయి, ఈ సిగరెట్లు తదితర నిషేధిత పదార్థాలను విచ్చలవిడిగా వినియోగించినట్లు పేర్కొంటున్నారు.పక్కా సమాచారంతో దాడి చేసిన మాదాపూర్ ఎస్ వోటీ పోలీసులు.. అందరినీ అదుపులోకి తీసుకున్నారు. ఇందులో ఆరుగురు యువతులు, 12 మంది యువకులు ఉన్నారని పోలీసులు తెలిపారు. వారి నుంచి 45 గ్రాముల గంజాయి ప్యాకెట్లు, ఈ సిగరెట్లు, మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. అనంతరం వారిని గచ్చిబౌలి పోలీసులకు అప్పగించినట్లు మాదాపూర్ ఎస్ఓటి పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని గచ్చిబౌలి పోలీసులు వివరించారు.

# బీజేపీ ఉన్నంత కాలం రిజర్వేషన్లను టచ్ చేయలేరు..

## రాహుల్ గాంధీపై అమిత్ షా ఫైర్..



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ , సెప్టెంబర్ 11:అమెరికా పర్యటనలో ఉన్న రాహుల్ గాంధీ దేశంలోని రిజర్వేషన్ల గురించి చేసిన వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రస్థాయిలో మండిపడింది. కాంగ్రెస్ నేత చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ విరుచుకుపడ్డారు. రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై అమిత్ షా స్పందిస్తూ.."దేశాన్ని విభజించే కుట్ర చేసే శక్తుల"తో నిలబడటం రాహుల్ గాంధీకి అలవాటుగా మారిందని అన్నారు. "దేశాన్ని విభజించేందుకు కుట్ర పన్నుతున్న శక్తులకు అండగా నిలవడం, దేశవ్యతిరేక ప్రకటనలు చేయడం రాహుల్ గాంధీకి, కాంగ్రెస్ పార్టీకి అలవాటైపోయింది. అది జమ్మూ కాశ్మీర్‌లో ఎన్‌సీ దేశ వ్యతిరేక, రిజర్వేషన్ వ్యతిరేక ఎజెండాకు మద్దతివ్వడం లేదా భారత వ్యతిరేక ప్రకటనలు చేయడం. విదేశీ వేదికలపై రాహుల్ గాంధీ ఎప్పుడూ దేశ భద్రతను బెదిరిస్తూ, మనోభావాలను దెబ్బతీస్తున్నారు" అని అమిత్ షా అన్నారు. ప్రాంతీయత, మతం, భాషా విబేధాల తరహాలో చీలికలు తెచ్చే కాంగ్రెస్ రాజకీయాలను రాహుల్ గాంధీ ప్రస్తావిస్తూ.. దేశంలో రిజర్వేషన్ల రద్దు గురించి మాట్లాడటం ద్వారా రాహుల్ గాంధీ మరోసారి కాంగ్రెస్ రిజర్వేషన్ వ్యతిరేక ముఖాన్ని తెరపైకి తెచ్చారని, అతడి మనసులో ఉన్న ఆలోచనలు బయటకు వచ్చాయని అన్నారు. బీజేపీ ఉన్నంత కాలం రిజర్వేషన్లను ఎవరూ రద్దు చేయలేరని, దేశ భద్రతతో ఎవరూ చెలగాలమాడకూడదని రాహుల్ గాంధీకి చెప్పాలనుకుంటున్నానని హోం మంత్రి అన్నారు. కాగా... అమెరికాలోని జార్జ్‌టౌన్ యూనివర్సిటీలో విద్యార్థులతో జరిగిన ఇంటరాక్షన్‌లో రాహుల్ గాంధీ రిజర్వేషన్లపై వ్యాఖ్యానించారు. "భారతదేశం న్యాయమైన ప్రదేశంగా మారినప్పుడు మేం రిజర్వేషన్ల రద్దు గురించి ఆలోచిస్తాం" అని అన్నారు. రిజర్వేషన్లను వ్యతిరేకించడం రాహుల్ గాంధీ వారసత్వమని, మాజీ ప్రధానులు జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ కూడా కుల ఆధారిత రిజర్వేషన్‌లకు వ్యతిరేకమని బీజేపీ సీనియర్ నేత రవిశంకర్ ప్రసాద్ అన్నారు. ఇండియా కూటమి నేతలైన డీఎంకే చీఫ్ ఎంకే స్టాలిన్, ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్, ఎస్పీ చీఫ్ అఖిలేష్ యాదవ్, వామపక్షాలు నేతలు రాహుల్ వ్యాఖ్యలపై స్పందించాలని అన్నారు.

# లిక్కర్ కేసులో కేజ్రీవాల్ కస్టడీ పొడిగింపు.. ఎప్పటి వరకంటే..!



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, సెప్టెంబర్ 11:లిక్కర్ పాలసీ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ కస్టడీని ట్రయల్ కోర్టు పొడిగించింది. సెప్టెంబర్ 25 వరకు జ్యుడీషియల్ కస్టడీ పొడిగిస్తూ రౌస్ అవెన్యూ కోర్టు నిర్ణయం తీసుకుంది. గతంలో విధించిన కస్టడీ బుధవారంతో ముగియడంతో మరోసారి కస్టడీ పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. తీహార్ జైలు నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రౌస్ అవెన్యూ కోర్టులోని స్పెషల్ జడ్జి కావేరీ బవేజా ముందు హాజరు పరిచారు. ఇదే కేసులో మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు బెయిల్ లభించాయి. జైలు నుంచి విడుదలయ్యారు. లిక్కర్ పాలసీ కేసులో మార్చి 21న కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. అనంతరం ఆయన్ను తీహార్ జైలుకు తరలించారు. పలుమార్లు బెయిల్ పిటిషన్లు వేసినా తిరస్కరణకు గురయ్యాయి. లోక్‌సభ ఎన్నికల సమయంలో మాత్రం ప్రచారం కోసం సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. తిరిగి జూన్ 2న తీహార్ జైల్లో లొంగిపోయారు.ఇదిలా ఉంటే వచ్చే నెలలో హర్యానా అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి. కేజ్రీవాల్ బెయిల్‌పై ఆప్ శ్రేణులు ఆశలు పెట్టుకున్నారు. సుప్రీంకోర్టు బెయిల్ ఇస్తుందేమోనని నమ్మకం పెట్టుకున్నారు. త్వరలోనే న్యాయస్థానం కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌పై విచారణ జరపనుంది.

# సూసైడ్ చేసుకుందామని వెళ్లిన యువతి...


## రైలు పట్టాలపై నిద్ర పోయింది... సీన్ కట్ చేస్తే...?



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 11:జీవితంలో ఎదురయ్యే అవాంతరాలు, అడ్డంకులను కొందరు అలవోకగా దాటి ముందుకెళ్తుంటారు. మరికొందరికి ఆ నేర్పు ఓర్పు ఉండదు. ఏదీ అనుకున్నదే తడవుగా అయిపోదు. దేనికైనా సరైన సమయం రావాలి. దీంతో తొందరపాటు నిర్ణయాలు తీసుకుని నిండు ప్రాణాలు తీసుకుంటూ ఉంటారు కొందరు యువత. అలాంటి ఘటనే తాజాగా బీహార్‌లోని మోతిహారిలో చోటు చేసుకుంది. జీవితంపై విరక్తి చెందిన ఓ యువతి చనిపోవాలని నిర్ణయించుకుంది. అంతే.. నేరుగా రైలు పట్టాల వద్దకు చేరుకుంది. చనిపోవాలనైతే నిర్ణయించుకుంది గానీ.. ఎంతకూ చావు రావట్లేదు. అదేనండీ.. రైలు పట్టాలపైకి రాలేదు. దీంతో చాలా సేపు ఎదురు చూసింది సదరు యువతి. పాపం చివరికి.. నిద్ర ముంచుకొచ్చినట్లుంది. ఎలాగూ అక్కడే చావాలనుకుంది కాబట్టి.. నిద్రపోయినా, మేల్కొని ఉన్నా పెద్ద తేడా ఏముందిలే? అని అనుకుందేమో.. పట్టాలపై అలాగే పడుకుని ఓ కునుకేసింది. మాంచి నిద్రలో ఉండగా.. ఓ రైలు అటుగా వచ్చింది. రైలులోని లోకో పైలట్ పట్టాలపై ఎవరో పడి ఉండటాన్ని గమనించాడు. అల్లంత దూరాన్నే బ్రేక్ వేశాడు. కానీ.. రైలు సరిగ్గా వచ్చి యువతికి కేవలం అరడుగు దూరంలో ఆగింది. అనంతరం రైలు దిగొచ్చి యువతి చెయ్యి పట్టి లాగాడు. అప్పుడు మెలకువ వచ్చింది సదరు యువతికి. తలపైకి వచ్చి రైలు ఆగినా.. చుట్టూ కొలాహలంగా ఉన్న నిద్రలోనే ఉండిపోయింది. లేచి కూర్చుని.. ఎదురుగా నిలిచిపోయిన రైలు, చుట్టూ జనాన్ని చూసి బిత్తరపోయింది. మోతిహారి నుంచి ముజఫర్‌పూర్‌కు వెళ్తున్న రైలు అది. సకాలంలో లోకో పైలట్ సూసైడ్‌కు ప్రయత్నించిన యువతిని గమనించి బ్రేకులు వేసి, ఆమె ప్రాణాలను కాపాడాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.


# రైలులో మహిళకు ప్రైవేట్ పార్ట్స్ చూపించిండు...

# ఆమె ఏం చేసిందంటే....!



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 11: ఇటీవల కూడా మహిళలు బయటకు రావాలంటే ఇబ్బందిగా ఉంది. అవును, కొంతమంది దుర్మార్గపు పురుషులు రోడ్డుపై లేదా బహిరంగ ప్రదేశాల్లో అమ్మాయిల ఎక్కడపడితే అక్కడ తాకడం లేదా వారి ప్రైవేట్ భాగాలను వారి ముందు చూపడం ద్వారా దుర్మార్గంగా ప్రవర్తిస్తున్నారు. కానీ చాలా మంది భయంతో దీని గురించి గొంతు ఎత్తడం లేదు. ఇలాంటి ఘటనలు గతంలో చాలా జరిగాయి. కదులుతున్న రైలులో ఓ మహిళా ప్రయాణికురాలి ముందు తన ప్రైవేట్ పార్ట్‌లను చూపిస్తూ ఓ వ్యక్తి అసభ్యంగా ప్రవర్తించిన ఘటన తాజాగా చోటుచేసుకుంది. ఒక ధైర్యమైన మహిళ అతనిని తన చెప్పులతో కొట్టి, అందరి ముందు అతను చేసిన పాడుపనిని బహిర్గతం చేసింది. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. మహ్మద్ తుఫైల్ రైలులో కూర్చుని మహిళా ప్రయాణికుల ముందు తన ప్రైవేట్ పార్ట్‌లను బయటపెట్టాడు. ఇది చూసిన ఓ మహిళ అందరి ముందు తీవ్రంగా స్పందిస్తూ.. తన చెప్పులతో సదరు వ్యక్తికి దేహశుద్ధి చేసింది. అంతేకాకుండా.. ఇప్పుడు చూపించూ అంటూ చెప్పుదెబ్బలు గుప్పించింది.

# ప్రపంచంలోని ప్రతి డివైస్ లో భారత్‌లో తయారు చేసిన చిప్ ఉండాలనేది కల: ప్రధాని మోదీ



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, సెప్టెంబర్ 11:ప్రపంచంలోని ప్రతి ఎలక్ట్రానిక్ డివైస్ లో భారత్‌లో తయారు చేసిన చిప్ ఉండాలనేది తమ ఆకాంక్ష అని, దేశంలోనే 100 శాతం ఎలక్ట్రానిక్ తయారీ జరగాలన్నదే తమ కల అని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. గ్రేటర్ నోయిడాలోని ఇండియా ఎక్స్‌పో మార్ట్‌లో 'సెమికాన్ ఇండియా 2024'ను ప్రధాని మోదీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సెమీకండక్టర్ల రంగానికి చెందిన ప్రతినిధులు, నిపుణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ... భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని వారిని కోరారు. భారత్‌ను సెమీ కండక్టర్ హౌస్‌గా మార్చేందుకు చేయాల్సిందంతా చేస్తామన్నారు.దేశంలో ప్రస్తుతం త్రీ డైమెన్షనల్ పవర్ ఉందన్నారు. అనుకూలమైన ప్రభుత్వం, తయారీ రంగానికి అనుకూలమైన వాతావరణం, ఆశావహ మార్కెట్... ఈ మూడు భారత్‌లో ఉన్నాయన్నారు. టెక్నాలజీ రుచి ఏమిటో తెలిసిన ఇలాంటి మార్కెట్ మరోచోట దొరకదన్నారు. భారత్‌లో మార్కెట్ అనుకూల వాతావరణం ఉందన్నారు. ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు ఎదురైనా తట్టుకొని నిలబడగలిగే సరఫరా గొలుసు అన్నింటికీ ముఖ్యమన్నారు. అలాంటి సరఫరా గొలుసును సృష్టించేందుకు భారత్ కృషి చేస్తోందన్నారు.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/
గురువారం 12 సెప్టెంబర్ 2024



## చూసి ముర్పాలే

# ఫస్ట్ ఎపిసోడ్‌లోనే పంచులతో హవా

## జబర్దస్త్‌కి కొత్త జడ్జి..



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 11: తెలుగు టీవీ షోలలో కామెడీ స్కిట్స్ తో ప్రేక్షకులని మెప్పిస్తూ ఎన్నో ఏళ్లుగా దూసుకుపోతుంది జబర్దస్త్. జబర్దస్త్ లో ఎంతో మంది కమెడియన్స్, జడ్జీలు, యాంకర్లు వచ్చారు. రోజా %-% నాగబాబు వెళ్ళిపోయాక రెగ్యులర్ గా జడ్జీలు, యాంకర్లు మారుతూనే ఉన్నారు. ప్రస్తుతం జబర్దస్త్ వారానికి రెండు ఎపిసోడ్స్ గా కృష్ణ భగవాన్, కుష్బూ జడ్జీలుగా రష్మీ యాంకర్ గా నడుస్తుంది. తాజాగా జబర్దస్త్ కి కొత్త జడ్జి వచ్చారు. కృష్ణ భగవాన్ ప్లేస్ లో నటుడు శివాజీ జబర్దస్త్ లోకి జడ్జిగా ఎంటర్ అయ్యారు. ఒకప్పుడు హీరోగా, క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా మెప్పించిన శివాజీ బిగ్ బాస్ తో సెకండ్ ఇన్నింగ్స్ మొదలుపెట్టి నటుడిగా మారి మళ్ళీ బిజీ అయ్యాడు. సినిమాలు, సిరీస్ లతో ప్రస్తుతం బిజీగా ఉన్నాడు. ఇప్పుడు జబర్దస్త్ లోకి జడ్జిగా ఎంట్రీ ఇచ్చాడు శివాజీ. తాజాగా శివాజీ జబర్దస్త్ లోకి జడ్జిగా ఎంట్రీ ఇచ్చిన ఎపిసోడ్ ప్రోమో రిలీజ్ చేసారు. మొదటి ఎపిసోడ్ లోనే శివాజీ స్కిట్స్ పై కామెడీ పంచ్ లతో మెప్పించాడు. దీంతో కొన్నాళ్ల పాటు శివాజీ జబర్దస్త్ తో ప్రేక్షకులను మెప్పిస్తాడు అని తెలుస్తుంది. ప్రస్తుతం శివాజీ, కుష్బూలు జబర్దస్త్ కి జడ్జీలుగా వ్యవహరిస్తున్నారు.

# సమంత డైలీ చేసే పనులివే..

## డైలీ రొటీన్ అంటూ వీడియో షేర్ చేసిన సామ్..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 11: ఆరోగ్యం కోసం కొన్నాళ్ళు సినిమాలకు గ్యాప్ ఇచ్చిన సమంత ఇప్పుడిప్పుడే మళ్ళీ యాక్టివ్ అవుతుంది. ఓ పక్క తన బిజినెస్ లు చూసుకుంటూ, సినిమాలు, సిరీస్ లు చేస్తూ, హెల్త్ పాడ్ కాస్ట్ లు చేస్తూ బిజీగానే ఉంటుంది. సోషల్ మీడియాలో మాత్రం రెగ్యులర్ గా యాక్టివ్ గా ఉంటుంది సమంత. తాజాగా తన సోషల్ మీడియాలో తన డైలీ రొటీన్ ఇదే అని ప్రతి రోజు తను చేసే పనులు వీడియో రూపంలో షేర్ చేసింది సమంత. ఈ వీడియోలో.. సమంత ఉదయం 6.30 గంటలకు కాసేపు సూర్య రష్మీ కోసం బయట నిల్చోవడం, ఆ తర్వాత ఆయిల్ పుల్లింగ్, హెయిర్ మసాజ్, తర్వాత 7 గంటలకు వర్కౌట్స్, తర్వాత పూజ చేసి వర్క్ కి బయలుదేరేటప్పుడు కార్లో కూర్చొని కంటి రక్షణ కోసం కళ్లకు ఏదో పరికరం పెట్టుకుంది. 9 గంటలకు షూటింగ్స్ కోసం సెట్ లోకి, లేదా షూటింగ్స్ లేకపోతే వేరే వర్క్స్ కి వెళ్లడం, సాయంత్రం 6 గంటలకు రెడ్ లైట్ థెరపీ తీసుకోవడం, రాత్రి 7 గంటలకు పికెల్ బాల్ ఆడి, 9 .30 గంటలకు మెడిటేషన్ చేసి రాత్రి 10 గంటలకు పడుకుంటాను అని తెలిపింది.దీంతో సమంత డైలీ రొటీన్ వీడియో వైరల్ గా మారింది. అయితే ఉదయం, సాయంత్రం చేసేవి రెగ్యులర్ గా ఉన్నా మధ్యలో షూటింగ్స్ ని బట్టి పనులు మారుతూ ఉండొచ్చు. అలాగే తన డైలీ రొటీన్ లో ఎక్కువగా సమంత తన ఆరోగ్యం కోసమే కేటాయించడం గమనార్హం. మీరు కూడా సమంత డైలీ రొటీన్ వీడియో చూసేయండి..






## రోమాంటిక్ హీరోయిన్ హాట్ ఫోజులు..
## స్టన్నింగ్ ఫోట్ షూట్ తో కేతిక శర్మ

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 11: కేతిక శర్మ తన లేటెస్ట్ ఫోటోలను ఇన్‌స్టాలో షేర్ చేసింది. ఫోటోలకు హాట్ ఫోజులిస్తూ.. స్టన్నింగ్ ఫోటోషూట్ చేసింది.



## అందానికి ప్రాణం పోస్తే ఇట్లనే ఉంటదట... ఐశ్వర్య పిక్ అదుర్స్..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 11: తమిళ, తెలుగు. మలయాళ చిత్రాల్లో కథానాయకిగా తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్న నటి ఐశ్వర్య మీనన్. తమిళనాడులోని ఈరోడ్‌లో జన్మించిన ఈ వయ్యారి తన అందంతో కుర్రకారు మనసు దోచేసింది. చేసింది తక్కువ సినిమాలైన మంచి క్రేజ్ ఉంది ఈ వయ్యారి. తాజా సోషల్ మీడియా వేదికగా కొన్ని ఫొటోస్ పోస్ట్ చేసింది. చీరలో ఈ ముద్దుగుమ్మను చుసిన కుర్రాళ్లు ఆ ఫోటోలను కాస్త వైరల్ చేస్తున్నారు.

## 'దేవర' ఎంట్రీ సీన్ ఇదేనా..
# కొరటాల ఏం ప్లాన్ చేస్తున్నాడో.?



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 11: టాలీవుడ్ అగ్ర కథానాయకుడు జూ. ఎన్టీఆర్ హీరోగా నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'దేవర'. అప్పుడెప్పుడో అరవింద సమేత వీర రాఘవ తర్వాత తారక్ సోలోగా వన్తుండటం.. జనతా గ్యారేజ్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత కొరటాల శివ తారక్ కాంబోలో ఈ సినిమా వస్తుండటంతో తెలుగులో పాటు పాన్ ఇండియా రేంజ్‌లో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాను దసరా కానుకగా సెప్టెంబర్ 27న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది. ఈ సందర్భంగా మూవీ నుంచి మంగళవారం ట్రైలర్‌ను విడుదల చేసింది. 'మనిషికి బతికేంత ధైర్యం చాలు.. చంపేంత ధైర్యం కాదు. కాదూ కూడదు అని మళ్లీ ఆ ధైర్యాన్ని కూడగడితే.. ఆ ధైర్యాన్ని చంపే భయాన్నవుతా..' అంటూ తారక్ చెప్పిన డైలాగ్ ఈ ట్రైలర్‌కే హైలైట్‌గా నిలిచింది. ముఖ్యంగా బైరా (సైఫ్ అలీఖాన్) తారక్ (దేవర) కు మధ్య వచ్చే యాక్షన్ ఘట్టాలు నందమూరి అభిమానులకు ఫుల్ మీల్స్ అని చెప్పవచ్చు. అయితే ఈ సినిమాలో తారక్ డ్యూయల్ రోల్‌లో నటిస్తున్న విషయం తెలిసిందే. ఒకటి దేవర పాత్రలో నటిస్తుండగా.. రెండోది దేవర కొడుకు పాత్రలో కూడా ఎన్టీఆర్ నటిస్తున్నాడు. అయితే ట్రైలర్ చూస్తే.. దేవర ఎంట్రీ సీన్ రివీల్ చేసినట్లు తెలుస్తుంది. ఈ మూవీలో దేవర సోరచేపపై ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు సమాచారం. ఇప్పటికే దీనికి సంబంధించిన వార్తలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా దేవర సోరచేపపై సవారీ చేయడం. ఆ తర్వాత దాన్ని ఒడ్డుకు తీసుకువచ్చి పడేయడం ట్రైలర్‌లో కనిపిస్తుంది. దీంతో అభిమానులందరూ చిన్న దేవర ఎంట్రీ సీన్ ఇదే అని కామెంట్లు పెడుతున్నారు. మరోవైపు దేవర పాత్రకు కూడా సాలిడ్ ఎంట్రీ సీన్ ఉండబోతున్నట్లు సమాచారం. దీనిపై క్లారిటీ రావడానికి సినిమా వచ్చే వరకు వెయిట్ చేయాల్సిందే.



## రూట్ మార్చిన కోహ్లీ మరదలు..
## పొట్టి డ్రెస్సుల్లో మురిపిస్తోన్న రుహానీ!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 11: రుహానీ శర్మ.... విరాట్ కోహ్లీ మరదలు , అనుష్క శర్మ సోదరి అని తెలిసినప్పటి నుంచీ సోషల్ మీడియాలో ఆమెపై కాన్సన్ ట్రేషన్ పెరిగిపోయింది.. రీసెంట్ గా రుహానీ షేర్ చేసిన ఫొటోస్ ఇవి...

## బ్లాక్ కలర్ డ్రెస్ లో ప్రియాంక చోప్రా... హాట్ గ్లామర్ ట్రీట్ వైరల్



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 11: ప్రియాంక చోప్రా ఇటీవల న్యూయార్క్‌లో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సమయంలో ఈ బ్యూటీ గ్లామరస్ లూక్స్ ఫ్యాన్స్ ను కంటిపడేస్తున్నాయి. ఈ ఈవెంట్‌కి సంబంధించిన ఫోటోలను ఈ అమ్మడు తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేసింది. ప్రస్తుతం నెట్టింట్లో వైరలవుతున్నాయి.

PUBLISHED AND PRINTED BUY K.RAKESH. ON BEHALF OF RRR MEDIA ..Editor : **RR RATHNA**, Address.Patel Nagar Chowrastha, Amberpet, Hyderabad,Telangana - 500013.
**RNI NO. T/TG/2024/ 1093** ..Mobile No : 7013794396, 9949152838 ,Website : www.eyyaltynews.comEMAIL ..ramannews9@gmail.com.